ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -11 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 6 మే 2026

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

# గనులతో ఉపాధి

## రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడి, 1.52 లక్షల ఉద్యోగాలు

### సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
ఇనుప ఖనిజ నిల్వలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని.. ఆదాయం, ఉపాధి అవకాశాలు లభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. గనుల శాఖపై క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సమీక్షను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 1,938 మిలియన్ టన్నుల వరకు ఐరన్ ఓర్ నిల్వలు కలిగి ఉండటంతో అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుండగా, రాయలసీమలో జేఎస్‌డబ్ల్యు **మిగతా 2లో...**



# విశాఖ రైల్వే జోన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..

- విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు గెజిట్ జారీ
- జూన్ 1, 2026 నుంచి అధికారికంగా కార్యకలాపాల ప్రారంభం
- దేశంలో 18వ రైల్వే జోన్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్ గుర్తింపు
- గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్లు ఈ జోన్ పరిధిలోకి
- ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీని నెరవేర్చిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ,మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు కల సాకారమైంది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే (రాజశీ=) జోన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కొత్త జోన్ 2026, జూన్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. దీంతో, భారతీయ రైల్వేలో **మిగతా 2లో...**




# టీడీపీ మహానాడు వేదిక ఖరారు..

- తొలిసారిగా నెల్లూరు జిల్లాలో టీడీపీ మహానాడు
- మే 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు నిర్వహణ
- వేదికగా కొడవలూరు మండలం ఇఫ్కో సెజ్ ఖరారు
- మే 6న మహానాడు ప్రాంగణంలో భూమిపూజ
- 5 లక్షల మందికి పైగా హాజరవుతారని అంచనా



**అమరావతి మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) వార్షిక మహానాడుకు వేదిక, తేదీలు ఖరారయ్యాయి. ఈ ఏడాది మహానాడును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం**మిగతా 2లో...**

# సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 37కు పెంపు

- దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు
- రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు
- చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు
- మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు
- సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు
- ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
:దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం**మిగతా 2లో...**



# 'క్యారియర్' కిక్..




- రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్
- ఏపీకి మరో భారీ విదేశీ పెట్టుబడి
- శ్రీసిటీలో ఏసీల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్
- రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ.. 3000 మందికి ఉపాధి
- రేపు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్
- మూడు దశల్లో 2028 నాటికి పూర్తికానున్న ప్రాజెక్ట్

**అమరావతి మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**ఏపీ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనర్ (ఏసీ) తయారీ దిగ్గజం 'క్యారియర్' రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1000 కోట్ల వ్యయంతో అత్యాధునిక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ (బుధవారం) **మిగతా 2లో...**

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

- పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా
- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

**రాజన్నసిరిసిల్ల, మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్టాట్రమ్**మిగతా 2లో...**






# ఆకివీడు రామాలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

- : పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు!
- గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉందన్న హైకోర్టు
- రికార్డులను పరిశీలించిన తర్వాతే ఆలయ నిర్మాణానికి అధికారులు అనుమతినిచ్చారని వెల్లడి

**అమరావతి మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ నిర్మాణంపై దాఖలైన అభ్యంతరాలను హైకోర్టు తోసిపుచ్చింది. ఆలయ నిర్మాణానికి అధికారులు ఇచ్చిన అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం... ఆలయానికి సంబంధించిన చారిత్రక ఆధారాలను సమర్థించింది.గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉన్నట్లు రికార్డులు**మిగతా 2లో...**

# శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

- ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ
- మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె
- పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ



**2లో.**

# రాజీనామా చేయను

## కుట్ర వల్లే ఓడిపోయాం

:టీఎంసీ అధినేత మమతా బెనర్జీ



# బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ దాడులు

**- చుక్కల భూమిని పట్టా భూమిగా మార్చేందుకు 80 వేలు ఒప్పందం**

**- 50 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డ తహసీల్దార్, మండల సర్వేయర్ హుస్సేన్ బాష**



**బనగానపల్లె మే 05 రిపబ్లిక్ న్యూస్**

బనగానపల్లె తహశీల్దార్ రాజీవ్ రెడ్డి బనగానపల్లెకు వచ్చి 15 రోజులు గడవక ముందే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సమీపంలో అవుకు మండలం కోనాపురం గ్రామానికి చెందిన నారాయణరెడ్డి అనే రైతు వద్ద 50 వేలు లంచం తీసుకుంటు ఉండగా మండల సర్వే సర్వేయర్ హుస్సేన్ బాష ను పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పి సోమన్న తెలిపారు. మండల సర్వేయర్ హుస్సేన్ భాషను ఏసీబీ అధికారులు పట్టుకొని తహసిల్దారు రాజీవ్ రెడ్డికి ఫోన్ చేయించారు. మొత్తాన్ని తీసుకొని తహసిల్దార్ కార్యాలయం వద్దకు రావాలని సర్వేయర్ కి తెలిపారు. ఏసీబీ అధికారులు సర్వేయర్ ని తీసుకొని తహశీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి తహసిల్దారును అదుపులోనికి తీసుకున్నారు. డిఎస్పి సోమన్న తెలిపిన వివరాల మేరకు అవుకు మండలం కోనాపురం గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డి కి బనగానపల్లె పట్టణంలోని సర్వే నెంబరు 121-బి, సి లలో మూడు ఎకరాల భూమి చుక్కల భూమిగా పడింది. దీని కోసం 2023లో చుక్కల భూమిని పట్టా భూమిగా మార్చాలని దరఖాస్తు చేసుకున్నారు. అప్పుడు అధిక మొత్తం అడగడంతో మానుకున్నారు. అప్పటి తహశీల్దార్ మారిపోయిన తర్వాత సర్వేయర్ రైతు నారాయణ రెడ్డికి ఫోన్ చేసి కొత్తగా తహశీల్దార్ వచ్చారని తక్కువ మొత్తానికి చుక్కల భూమిని పట్టా భూమిగా మారుస్తామని తెలిపారు. సర్వేయర్ రైతు నారాయణరెడ్డిని తహసిల్దార్ వద్దకు తీసుకెళ్లి రూ. 1.50లక్షలు అడగడంతో రూ. 80వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రస్తుతం రూ. 50వేలు ఇవ్వాలని, పని అయిన తర్వాత రూ. 30వేలు ఇవ్వాలని రైతుతో తహసిల్దార్ మరియు సర్వేయర్ హుస్సేన్ బాష ఒప్పందం చేసుకున్నారని డిఎస్పి తెలిపారు. సర్వేయర్ ని పట్టుకొని తహసిల్దార్ కు ఫోన్ చేయించడంతో తాసిల్దార్ ఆఫీస్ లో ఉన్నానని అక్కడికి రమ్మని తెలపడంతో ఏసీబీ అధికారులు సర్వేయర్ ని తీసుకొని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ ను కూడా అదుపులోనికి తీసుకున్నారు. తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, మండల సర్వేయర్ హుస్సేన్ భాష లపై కేసు నమోదు చేసి జైలుకు తరలించనున్నట్లు డిఎస్పీ తెలిపారు. దాడుల్లో ఏసీబీ సీఐ రాజా ప్రభాకర్, కృష్ణయ్య, ఎస్సై సుబ్బరాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించలేని ప్రభుత్వం.కాటసాని



**పాణ్యం ప్రతినిధి మే, 05( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మండలం లోనిగోనవరం గ్రామంలో రైతులకు భరోసా కార్యక్రమం వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు భరోసా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో జగనన్న ప్రభుత్వంలో రైతులకు ఆర్బికే కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడంతో పాటు పంట నష్టాల సమయంలో ప్రభుత్వమే భరోసాగా నిలిచిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఎరువులు, యూరియా తదితర రసాయనాలు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వెంటనే రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వంలో ఇసుక దందా, బెల్టు షాపులు పెరిగాయని, సూపర్ సిక్స్ హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ పరిశీలకులు సద్దల సూర్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఆలమూరు జయచంద్ర రెడ్డి, కొణిదేడు మధు రెడ్డి, పాణ్యం మండల మాజీ సర్పంచులు మరియు రైతులు పాల్గొన్నారు

# ఉద్యమం తీవ్రతరం చేస్తాం

**దళిత సంఘాల ఐక్య జేఏసీ**




**అనంతపురం అర్బన్, మే 05,( రిపబ్లిక్ న్యూస్):**

మనం దినపత్రిక సీనియర్ పాత్రికేయుడు లక్ష్మీనారాయణపై జరిగిన దాడిని దళిత సంఘాల ఐక్య జేఏసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన భవిష్యత్ కార్యాచరణ సమావేశం నిర్వహించారు.

**మనీషా నాయర్‌ను అరెస్ట్ చేయకపోవడం దారుణం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయుడు ఇంటికెళ్లి విచక్షణారహితంగా దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని వారు పేర్కొన్నారు. ఈ ఘటనలో ప్రధాన నిందితురాలిగా ఉన్న గీతం ప్రిన్సిపాల్ మనీషా నాయర్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లక్ష్మీనారాయణపై దుండగులు దాడి చేసినట్లు స్పష్టమైన ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. చట్టం అందరికీ సమానమని, నిందితులు ఎంతటి వారైనా తప్పించుకోలేరని హెచ్చరించారు. దోషులకు శిక్ష పడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకుడు సాకే హరి, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిందనూరు నాగరాజు, గద్దెల నాగభూషణం, చిన్న ఆంజనేయులు, మద్దిల చెరువు మల్లీ, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కుల్లాయి స్వామి, శంకర్, దండోరా నాయకులు కుంటిమద్ది ఓబులేషు, విష్ణు, సురేష్, ఎమ్మార్పీఎస్ కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.ద

# రోగుల సేవలో నాణ్యత, పారదర్శకత తప్పనిసరి

**రికార్డులు అప్డేట్ చేయాలి -రోగులకు స్పష్టమైన కౌన్సెలింగ్ ఇవ్వాలి: సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 5)**

రోగుల సేవలో నాణ్యతతో పాటు పారదర్శకత పాటించడం అత్యంత కీలకమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రోగులకు సంబంధించిన రికార్డులు, కేసు షీట్లను ఎప్పటికప్పుడు సమగ్రంగా అప్‌డేట్ చేయాలని స్టాఫ్ నర్సులకు సూచించారు. రోగి ఆరోగ్య పరిస్థితి మరియు అందిస్తున్న మందుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.

రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న చికిత్సపై వైద్యులు రోగులకు మరియు వారి బంధువులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించాలని (కౌన్సెలింగ్ నిర్వహించాలని) తెలిపారు. దీనివల్ల రోగి కుటుంబ సభ్యులలో ఆందోళన తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

నర్సింగ్ సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది మధ్య సమన్వయం మెరుగుపరచి, వార్డులు మరియు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) సింధు సుబ్రహ్మణ్యం, సిఎస్ఆర్ఎంఓ డా. పి. పద్మజ, డా. డి. వెంకట రమణ, డా. శివ బాల, నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నగరంలో తాగునీటి సరఫరా అంతరాయం

**అశోక్‌నగర్ శుద్ధి కేంద్రంలో వాల్వ్ మరమ్మత్తులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ చల్లా ఓబులేసు సూచన**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 5)**

నగరంలోని అశోక్‌నగర్ ప్రాంతంలో ఉన్న నీటి శుద్ధి కేంద్రంలో 600 మిల్లీమీటర్ల దయా వాల్వ్‌కు మరమ్మత్తులు చేపడుతున్న నేపథ్యంలో బుధవారం పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుంది అని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఈ అంతరాయం ధర్మపేట, చల్లా కాంపౌండ్, గాంధీ పార్క్, మున్సిపల్ ఆఫీస్ పరిసరాలు, ఖాదక్‌పురా, అశోక్‌నగర్, ఓల్డ్ బస్టాండ్ ఏరియా, వన్‌టౌన్, భాస్కర్‌నగర్, బంగారుపేట, కొత్తపేట, ప్రకాష్‌నగర్, విట్టల్‌నగర్, కేఈ మాదన్ననగర్, బుధవారపేట, జొహరపురం, ఎన్‌సీసీ క్యాంటీన్ ఏరియా, బీ క్యాంపు, అబ్బాస్‌నగర్, ఓల్డ్ కల్లూరు, ఎస్ఏపీ, న్యూ బస్టాండ్ ఏరియా, లేబర్ కాలనీ తదితర ప్రాంతాలను ప్రభావితం చేయనుంది.

గురువారం నుంచి నీటి సరఫరా యథావిధిగా పునరుద్ధరించబడుతుందని కమిషనర్ తెలిపారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు అవసరమైనంత నీటిని ముందుగానే నిల్వ చేసుకుని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి

**పెండింగ్ లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం - షార్ట్‌ఫాల్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 5)**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పట్టణ ప్రణాళిక యంత్రాంగానికి ఆదేశించారు.

మంగళవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకుండా వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. షార్ట్‌ఫాల్ ఉన్న 580 దరఖాస్తులను ఎల్‌టిపి లాగిన్‌కు పంపి, సంబంధిత దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని సూచించారు.

అలాగే 478 మంది దరఖాస్తుదారులకు ఫీజు చెల్లింపు వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లేఅవుట్లకు సూత్రప్రాయ నమూనాలు (ఇన్‌ప్రిన్సిపల్ లేఅవుట్ ప్యాటర్న్ ఐపిఎల్‌పి) త్వరగా రూపొందించాలని చెప్పారు. దరఖాస్తుదారులు సంబంధిత ఎల్‌టిపిలను సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకునేలా సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో ఇంచార్జి సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పదవి కోసం పార్టీలు మరే వ్యక్తులకు ప్రాధాన్యత




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

గత ప్రభుత్వం లో పదవి అలకరించి అధికారం కోల్పోగానే కాంగ్రెస్ పార్టీ లో చేరిన వ్యక్తి కీ కో ఆప్షన్ మెంబర్ ఇవ్వడం లో తీవ్ర విమర్శలు వెల్లువడుతున్నాయి. ఈ సందర్భంగా ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో కో ఆప్షన్ మెంబర్ ఎన్నికల్లో గత పార్టీ లో వైస్ చైర్మన్ చేసిన వ్యక్తి కీ కాంగ్రెస్ పార్టీ కీ ఎలాంటి సంబంధం లేని వ్యక్తి కీ కో ఆప్షన్ మెంబర్ ఇవ్వడం దీని వెనకాల రాజకీయ ఎత్తుగడన డబ్బు అంకారామ అనే ఆలోచనలో ఆందోల్ జోగిపేట ప్రజలకు అంతు చిక్కడం లేదు.

# మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలి

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**గుత్తి మే 05 : (రిపబ్లిక్ న్యూస్)**

మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను మరింత మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం గుత్తి పట్టణ శివారులోని చెరువు వద్ద మత్స్య సహకార సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి, వారి ఆదాయం పెంచడానికి మరియు కొత్త పద్ధతుల ద్వారా చేపల పెంపకాన్ని ఎలా మెరుగుపరచాలనే అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వారికి అవసరమైన ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలన్నారు. మత్స్యకారులు తమకు మెరుగైన ఫిష్ మార్కెట్ సౌకర్యం కావాలని కోరారు. అలాగే రిజర్వాయర్లలో చేపల పెంపకానికి ఉన్న అవకాశాలను పరిశీలించమని కోరగా, ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారుల అవసరాలను బట్టి వారికి తగిన సహకారం అందిస్తే వారి జీవనాధారం మెరుగుపడుతుందని సూచించారు. గుత్తి మత్స్య సహకార సంఘం సాధించిన ప్రగతికి సంబంధించి ఉచితంగా 36,100 చేప పిల్లలను చెరువుల్లో వదలడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దార్ పుణ్యవతి, మత్స్యకారులు పాల్గొన్నారు.

**గుత్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ :**

గుత్తి పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోమియో వైద్యశాల నిర్మాణాన్ని పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆస్పత్రిలో తగిన మౌలిక సదుపాయాలు కల్పన, మరమ్మత్తులను చేపట్టాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రిలో లైట్లు, కిటికీలు, ఇతర మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎల్లప్ప, డాక్టర్లు పవన్ కుమార్, చైతన్య, రాజేష్, వెంకటరమణ, రమ్యశ్రీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు రైతుల గోడు పట్టదా

## మొక్కజొన్న రైతులకు క్వింటా 2,400 మద్దతు ధర ఇవ్వాలి

### నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి -సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్

**బేతంచర్ల ప్రతినిధి, మే 5(రిపబ్లిక్ న్యూస్)**
మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ. సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిరసన నిర్వహించి అనంతరం తహశీల్దార్ నాగమణికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించిన అనంతరం
సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, ఏపీ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్వింటా మొక్కజొన్నకు గరిష్ట మద్దతు ధరల ప్రకారం 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని, నంద్యాల జిల్లాలో రబీ సీజన్లో సుమారు15వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని, మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చిందని, కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు 2,400 రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటా మొక్కజొన్నను 1,700 లోపు కొనుగోలు చేస్తున్నారని , దీనివల్ల క్వింటాకు 700 చొప్పున ఎకరానికి 21వేల నష్టం రైతులకు వస్తున్నది, మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే అధిక సంఖ్యలో ఉన్నారు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి,



ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయని, కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి, మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కకొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని కోరారు, కానీ ఇంత వరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు, వ్యత్యాస ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్లేదు, పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి, కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం రైతుల గోడు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏపీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు, చంద్రమోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రదీప్, ఉదయ్, పూసల రాముడు, ధనుంజయ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రత మనందరి బాధ్యత

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ -ఆలూరులో అవగాహన సదస్సు "మీ రక్షణమా బాధ్యత" కార్యక్రమం, శక్తి యాప్ వినియోగంపై దృష్టి






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 5)**
మహిళలపై నేరాల నివారణకు అవగాహన అత్యంత అవసరమని, చట్టాలపై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పేర్కొన్నారు. మంగళవారం ఆలూరు మండల కేంద్రంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్లో "మీ రక్షణమా బాధ్యత" పేరుతో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల కోసం పలు చట్టాలు అమల్లో ఉన్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండటం అత్యవసరమన్నారు. పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, నిర్భయ చట్టం వంటి చట్టాలు మహిళల రక్షణకు ఉన్నాయని వివరించారు.మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని, భయం లేకుండా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రత మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.మహిళల రక్షణ కోసం శక్తి యాప్ వంటి ఆధునిక సాంకేతిక వనరులను వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా వెంటనే సహాయం పొందవచ్చున్నారు. అలాగే 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడుతూ మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకుని, ఆపద సమయంలో పోలీసులను సంప్రదించాలని కోరారు. సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్ వంటి సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, పోలీసులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, మహిళా పోలీసులు, స్థానిక మహిళలు సహా సుమారు 800 మంది పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

### రాష్ట్రస్థాయిలో నర్ల గీతికర్యాంకు 617, గుర్కా దీక్షిత ర్యాంకు808 సాధించారు






**బేతంచెర్ల ప్రతినిధి, మే 5(రిపబ్లిక్ న్యూస్)**
ఏప్రిల్ 25 వ తేదీ నిర్వహించిన పాలిటెక్నిక్ 2026 ప్రవేశ పరీక్షలో అర్ యస్ రంగాపురం గ్రామం లోని ప్రకృతి వి ద్యానికేతన్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రతిభ చాటారని కరెస్పాండెంట్ నర్ల రవి కుమార్ రెడ్డి తెలియజేసారు.రంగాపురం గ్రామానికి చెందిన నర్ల గీతిక ప్రవేశ పరీక్షలో 120 మార్కులకు 112 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 617 వ ర్యాంకును, అలాగే కొత్తపల్లి గ్రామానికి చెందిన గుర్కా దీక్షిత 120 మార్కులకు 111మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 808 వ ర్యాంకును సాధించారాని తెలియజేసారు. విద్యార్థులను, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు స్నేహితులు గ్రామస్తులు వారిని అభినందించారు.

# ఆర్ఎస్ రంగాపురం లోసమ్మర్ క్రికెట్ టోర్నమెంట్

### ప్రీమియర్ లీగ్ సీజన్ 4 ప్రారంభం

**బేతంచర్ల ప్రతినిధి, మే 5 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మీాఖీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ టోర్నమెంట్ మే 9వ తేదీ నుండిగ్ాయా హై స్కూల్ మైదానంలో ప్రారంభం కానుంది.ఈ పోటీల్లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ప్రకటించారు.మొదటి బహుమతి ₹30,000, దీనికి స్పాన్సర్‌గా ఉన్నం ఎల్లనాగయ్య ,మాజీ చైర్మన్, శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి టెంపుల్ & టీడీపీ బేతంచెర్ల మండల అధ్యక్షులు,వ్యవహరిస్తున్నారు.రెండవ బహుమతి ₹20,000, దీనికి ఆవులదొడ్డి మద్దిలేటి, లొడ్డ శేఖర్, బీజ్జం నల్లాడి , వల్లంపాటి వెంకటేశ్వర్లు స్పాన్సర్లుగా ఉన్నారు.ఈ టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు ₹800 ఎంట్రీ ఫీజుతో మే 8వ తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలి. ప్రతి మ్యాచ్‌కు జతీఅఎ౨ఎవతీశీవం ద్వారా లైవ్ స్కోరింగ్ అందుబాటులో ఉంటుంది.టోర్నమెంట్‌లో భాగంగా ప్రతి మ్యాచ్‌కు మీఖఅ శీట ్ష్ట్రవ మీఫ్ఎష్ట్ర బహుమతి కూడా ఇవ్వబడుతుంది. అంపైర్ నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది. క్రమశిక్షణ ఉల్లంఘించిన జట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మీాఖీ, అంబేద్కర్ యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు కలిసి పనిచేస్తున్నారు.
మరిన్ని వివరాలకు:అనిల్ 9182890698మహేష్ 6304220954మచ్చి 6300988104
శ్రీనాథ్ 7569769612పుల్లయ్య 9392318690జాక్ 7989310970

# ఆర్కే ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ & హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ తరపున సౌత్ ఇండియా ప్రెసిడెంట్ గా శ్రీమతి అనీస పాష




**ఓర్వకల్లు ప్రతినిధి, మే 5(రిపబ్లిక్ న్యూస్)**
గత 15 సం గా అనీస పాష వివిధ రకాలైన మహిళా సమస్యలపై తనదైన శైలిలో పోరాడుతూ బాధిత మహిళలకు న్యాయం కల్పిస్తున్నారు.ఎక్కడైన సరే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఏ ప్రాంతం వారైనా సరే తనకు సమస్య ఉందని సంప్రదిస్తే, వారికి న్యాయం కల్గించడం కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళి, అవసరమైతే స్టేషన్,అవసరం అయితే ఆ ప్రాంత ఎమ్మెల్యేలు అయిన సరే వారి వద్దకు వెళ్ళి బాధితురాలికి న్యాయం చేయించండి లెదంటే పోరాటం నా శైలి లో ఉంటుంది అని చెప్పి, వీలైనంతవరకు బాధితురాలికి కోర్టు వరకు వెళ్ళకుండా తన సమక్షంలోనే న్యాయం జరిగేలా చూస్తారు, వీరి పోరాట పద్దతి మరియు సేవా గుణం చూసి వివిధ సంస్థలు వీరికి తమ సంస్థల్లో అవకాశం కల్పించి, వీరి పోరాటం లో అవకాశం కల్పిస్తున్నారు.రాబోయే రోజుల్లో అనీస పాష రాజకియంగా కూడా తన సేవలను అందించాలని అనుకుంటున్నారు.వీరి కుటుంబం గత 30 సంవత్సరాలు గా టీడీపీ పార్టీ కి సేవ చేస్తున్నారు.కాబట్టి వ్యక్తిగతంగా తనకు టిడిపి పార్టీ అంటే చాలా అభిమానం కాబట్టి అవకాశం వస్తే పార్టీ తరుపున మహిళా విభాగం లో మహిళల సమస్యలపై పోరాడి.మహిళలకు న్యాయం కల్పించడం లో తన బాధ్యతను నిర్వర్తిస్తాను అని చెప్పారు.గత 15 సం లుగా అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ లాంటి పెద్ద ప్లాట్ ఫాం ద్వారా మహిళలకు న్యాయం కల్పించాను అని తెలిపారు.అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ తో పాటు నా పై నమ్మకం ఉంచిన ప్రతి సంస్థ కు నేను రుణపడి ఉన్నాను.అలాగే మీరందరూ నా మీద ఉంచిన నమ్మకం వమ్ము కాకుండా చూస్తాను.ఇప్పటి నుండి నా సేవలు మరింత వేగవంతం అవుతాయని అనీస పాష తెలిపారు

# జనగణన పేరుతో ఓటిపి లు అడిగితే మోసం

### కర్నూలు ఎస్పీ హెచ్చరిక

### ఎన్యూమరేటర్లు బయోమెట్రిక్, ఓటీపీలు అడగరు

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 5)**
జనగణన (సెన్సస్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళు ప్రజలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడే అవకాశం ఉందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.
ప్రభుత్వ ఎన్యూమరేటర్ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు లేదా బయోమెట్రిక్ వివరాలు (వేలిముద్రలు, కంటి ఐరిస్) అడగరని స్పష్టం చేశారు. జనగణన పేరుతో ఈ వివరాలు కోరితే అది ఖచ్చితంగా సైబర్ మోసం అని ప్రజలు గుర్తించాలని సూచించారు.
ఆధార్ నంబర్, పాన్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, డెబిట్/క్రెడిట్ కార్డ్ వివరాలు, పిన్, సీవీవీ, ఓటీపీలు వంటి వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. ఇలాంటి వివరాలు అడిగిన వారిని వెంటనే నిరాకరించాలని సూచించారు.
తెలియని లింక్‌లను క్లిక్ చేయరాదని, అపరిచితులు సూచించే యాప్‌లను డౌన్‌లోడ్ చేయరాదని హెచ్చరించారు. జనగణనలో భాగంగా ఎన్యూమరేటర్ వద్ద ఉన్న అధికారిక సెన్సస్ షీట్‌లోని ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు ఇవ్వాలని తెలిపారు.
మీ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే 112 లేదా 100కు కాల్ చేయాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు అనుమానం వచ్చిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా
**www.cybercrime.gov.in**`ల వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే అవకాశాలు ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం

### జలధార - జల హారతి కార్యక్రమంపై మంత్రి



**నంద్యాల,మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రంలో భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు జలధార - జల హారతి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పనిచేస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. హనుమంత గుండం చెరువు నుంచి దాదాపు 23 కిలోమీటర్లు కాలువ పొడవున ఉన్న 5 చెరువుల్లో, వాగులు, వంకల్లో మట్టి పూడికతీత పనులను సొంత నిధులతో చేపట్టామని అన్నారు. 3 మీటర్లలోపు భూగర్భ జలాలు వచ్చేలా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. భూగర్భ జలాలు పెరిగితే రైతులంతా తమ బోర్ల ద్వారా పంటలను సాగు చేసుకునే వీలుంటుందని బీసీ జనార్దన్ వెల్లడించారు. 23 కిలోమీటర్ల కాల్వ పొడవున జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు ఐదు చెరువుల్లో మట్టి పూడికతీత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చెరువులు, కాలువల్లో పూడికతీత కార్యక్రమంలో భాగంగా మట్టిని.. అవసరమైన రైతులు తీసుకువెళ్లే విధంగా వెసులుబాటు కల్పించనున్నట్లు చెప్పారు. మట్టిని తీసుకెళ్లే రైతులను ఇబ్బంది పెట్టకుండా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం జలహారతి - జలధార కార్యక్రమాన్ని ఒక యజ్ఞం మాదిరిగా చేస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# పాస్టర్లకు ఎస్సీ కుల ధృవీకరణ

### హైకోర్టులో విచారణ..

### జులై 6కు విచారణ వాయిదా



**అమరావతి,మే 5 (రిపబ్లిక్ న్యూస్) :** సరైన విచారణ జరపకుండా పాస్టర్లకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం జులై 6వ తేదీకి ఈ కేసు విచారణను వాయిదా వేసింది. చర్చిల్లోని పాస్టర్లకు జారీ చేసిన ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేసేలా అధికారులను ఆదేశించాలని హైకోర్టులో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దిరెడ్డి ప్రసన్న కుమార్ పిటిషన్ దాఖలు చేశారు. పాస్టర్లకు జారీ చేసిన ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రసన్న కుమార్ పలుమార్లు వినతి పత్రాలు సమర్పించారు. అయినా వారి నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు పిటిషన్‌లో ప్రసన్న కుమార్ స్పష్టం చేశారు. దీనిపై ఈ రోజు విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. జులై ఆరో తేదీకి ఈ కేసును వాయిదా వేసింది.
-----

# అవినీతి ఆరోపణలు అవాస్తవం

## భూ సమస్యలపై నోటీసులు ఇచ్చాము
## - డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామి


గుంతకల్ డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామి

**అనంతపురం మే 5( రిపబ్లిక్ న్యూస్) :** అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నాగసముద్రం రెవెన్యూ పరిధిలోని భూ సమస్యపై అందరికీ నోటీసులు ఇచ్చామని గుంతకల్ మండలం డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామి పేర్కొన్నారు ఈ భూ సమస్యపై త్వరలోనే అన్ని రికార్డులు పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు కొందరు ఈ భూ సమస్యపై లక్షల రూపాయలు తీసుకున్నానని అవినీతి ఆరోపణలు చేయడం అవాస్తవం అన్నారు ప్రభుత్వ నిబంధనల మేరకు తమ విధులు నిర్వహిస్తున్నామని ఎటువంటి పక్షపాతం చూపించకుండా న్యాయం జరిగేలా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పని చేస్తున్నామన్నారు


ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

కలెక్టరేట్‌లో కే (రే) టుగాళ్లు

ముటేషన్ కు ముప్పు తిప్పలు -రెవిన్యూలో అవినీతి తిమింగలాలదే రాజ్యం

అర్జీదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు -స్పందన పై స్పందించని జిల్లా కలెక్టర్



ప్రజా రిపబ్లిక్ పత్రికలో మంగళవారం(5 మే 2026) వెలువడిన **కలెక్టరేట్ లో కే( రే )టుగాళ్లు** కథనానికి
డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి ఫోటో పొరపాటున ప్రచురితమైంది
ఈ కథనానికి డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామికి ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తున్నాము
-ప్రజా రిపబ్లిక్ యాజమాన్యం

# చిప్పగిరి లో కిషోరి వికాసం

## వేసవి సెలవుల శిక్షణ





**చిప్పగిరి, మే, 5,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి స్థానిక భోగేశ్వర స్వామి దేవాలయం దగ్గర మంగళవారం కిషోర్ వికాసం వేసవి సెలవుల కార్యక్రమం చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి గీత వాణి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, డిసిపియు గీత వాణి మాట్లాడుతూ బాలికల ను శారీరకంగా మానసికంగా బలోపేతం చేయడం మరియు వారి హక్కుల పై అవగాహన కల్పించడమే అని, బాల్యవివాహాల నిరోధకం, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ లైంగిక వేధింపుల నివారణ, భద్రతపై అవగాహన కల్పిస్తామని వ్యక్తిగత సంబంధాల గురించి శిక్షణ కల్పిస్తామని, కౌమార దశలో అవసరమైన పౌష్టికాహార, రక్తహీనత, నివారణ మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, సచివాలయ మహిళా పోలీస్ గౌరీశ్వరి దేవి, వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి అపర్ణ ,అంగన్వాడీ టీచర్లు పద్మావతి ,పుల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక రుణ జీవనోపాధి ప్రణాళికపై మహిళలతో సమీక్ష



**చిప్పగిరి, మే, 5,(రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో మంగళవారం మంగళవారం వార్షిక రుణ జీవనోపాధి ప్రణాళిక వెలుగు సమాఖ్య సంఘాల పొదుపు చేస్తున్న మహిళలకు వివిధ వ్యాపారాల కింద రుణాల మంజూరుకు 2026 వార్షిక రుణ జీవనోపాధి సమీక్ష గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి డిపిఎం రహిమాన్ ,శ్రీనిధి ఏజీఎం తేజేశ్వరరావు పాల్గొన్నారు, మాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగు నింపేందుకు వారు చిన్న తరహా వ్యాపారుల చేసుకునేంత ఆర్థిక సాయం అందించడమే లక్ష్యమని, 95% పైగా రుణాలు తిరిగి చెల్లించే గ్రూపులకు ఎక్కువ రుణ సౌకర్యం కల్పిస్తామని, 2026 ఆర్థిక సంవత్సరానికి ఋణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు శ్రీనివాసులు లక్ష్మణ్, శారద, వివోఏ ఎస్ లు, ఎస్ ఎస్ జి ఎస్ లు, సిఆర్పి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరులకు విప్లవ జోహార్లు




**అనంతపురం, మే 05,( రిపబ్లిక్ న్యూస్ ):** కామ్రేడ్ రామారావు ఏడవ వర్ధంతి, కామ్రేడ్ రామకృష్ణ ఐదో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతపురం నగరం భగత్‌సింగ్ నగర్‌లో పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో నాయకులు, కళాకారులు, ప్రజలు కలిసి రామారావు స్థూపం వద్ద పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం అరుణోదయ కళాకారులు ప్రదర్శనలు, విప్లవ గేయాలు కామ్రేడ్ లను ఆకట్టుకున్నాయి. అందులో భాగంగా హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న వికే భవన్‌లో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ భార్య ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరై కామ్రేడ్ రామారావు,కామ్రేడ్ రామకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**పెండింగ్ ప్రాజెక్టులపై ఆయన కృషి స్ఫూర్తిదాయకం**

ఈ సందర్భంగా పట్టణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి ఫక్రుద్దీన్ మాట్లాడుతూ కామ్రేడ్ రామారావు ప్రజా ఉద్యమాల్లో, సాంస్కృతిక రంగంలో చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. జానపద గేయాలు, బుర్రకథలు, నాటకాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించిన ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే విప్లవ భావజాలానికి ఆకర్షితుడై తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ తన కళతో గుర్తింపు పొందిన గొప్ప ప్రజాకళాకారుడని కొనియాడారు.

అలాగే కామ్రేడ్ రామకృష్ణ సేవలను స్మరిస్తూ, ఉద్యోగ బాధ్యతల మధ్య కూడా రచయితగా విప్లవ భావజాలాన్ని వ్యాప్తి చేసినట్లు వివరించారు. పట్టణ పేదల సంఘం, ఓపిడిఆర్ వంటి వేదికల ద్వారా ప్రజల హక్కుల కోసం పోరాడుతూ, రాయలసీమలో నీటి సమస్యలపై నిరంతర ఉద్యమాలు చేపట్టారని చెప్పారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ, చెరువులకు నీటి విడుదల, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాలపై ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనారాయణ,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఏసు రత్నం, కమిటీ సభ్యులు కటారు రాజు, మున్నా, ఐఎఫ్టియు నగర కార్యదర్శి ముష్టూరు ఎర్రిస్వామి, గుంతకల్లు రామాంజనేయులు, పిడిఎస్యు విద్యార్థి నాయకులు శంకర్, రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యులు తరిమెల రామాంజనేయులు, అరుణోదయ కళాకారులు నాగభూషణ, ఐఎఫ్టియు నాయకులు, పట్టణ పేదల సంఘం ప్రతినిధులు, ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు, సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ నందు ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం




**చౌడేపల్లి ప్రతినిధి మే 05 రిపబ్లిక్ న్యూస్**

పుంగనూరు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ పాలిటెక్నిక్ పుంగనూరు కళాశాలలో అడ్మిషన్ల కొరకు ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ తెలియజేశారు ఈ దరఖాస్తులను ఈనెల ఐదు నుంచి 21 వరకు నమోదు చేయించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు డిప్లమోలో ప్రవేశం కొరకు అర్హులని కోర్సు కాలవ్యవధి రెండు సంవత్సరములు ఇంగ్లీష్ మీడియం లో బోధించబడునని ఆయన వివరించారు పదవ తరగతి మార్కులు ఆధారంగా ఎంపిక చేయబడునని డిప్లమో కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు మేలైన విద్య ఉపాధి అవకాశాలు ఉన్నందున విద్యార్థులు తల్లిదండ్రులు గమనించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు మరిన్ని వివరాలకు 9381359956 నెంబర్లు సంప్రదించాలన్నారు.

# ఐఎఎస్ అహ్మద్ బాబుకు హైకోర్టులో చుక్కెదురు

## ఉద్యోగ సంఘాల పిటిషన్ కొట్టేసేందుకు తిరస్కరణ




**అమరావతిమే 5 (రిపబ్లిక్ న్యూస్) :** ఐఏఎస్ అధికారి అహ్మద్ బాబుకు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. ఉద్యోగుల సంఘం చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఆదేశించింది. ఐఏఎస్ అహ్మద్ అనర్హుడంటూ హైకోర్టులో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ కొనసాగుతుండగా.. పిటిషన్‌ను కొట్టివేయాలని అహ్మద్ బాబు అప్పీల్ చేసుకున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం పిటిషన్‌పై విచారణ జరిపి.. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఉద్యోగుల సంఘం ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గత కొన్ని రోజులుగా అహ్మద్ బాబుకు వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అన్ని కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయాల ముందు మధ్యాహ్న భోజన సమయంలో ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. చాలా మంది ఉద్యోగుల ప్రమోషన్లను అహ్మద్ తొక్కిపెడుతున్నారంటూ ఉద్యోగ సంఘాలు ఆరోపించాయి. దీనికి సంబంధించి సోమవారం అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశమై.. కోర్టు ఆదేశాలను పాటించాలని, ప్రమోషన్లపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తరుణంలో అహ్మద్ బాబు అప్పీల్‌కు వెళ్లడంతో హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖతో పాటు అహ్మద్ బాబు నిర్వహిస్తున్న శాఖల్లో ఏదీ సవ్యంగా లేనట్లు కనిపిస్తోందని సింగిల్ జడ్జి చేసిన అబ్జర్వేషన్ ను ధర్మాసనం పక్కనపెట్టింది. ఉద్యోగ సంఘం వినతిని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశిస్తూ.. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది.

# అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

**రూ.19.70 లక్షల నగదు స్వాధీనం**

**బ్యాంకు ఖాతాల్లోని రూ.18.20 లక్షలు ఫ్రీజ్**

**క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళితే కఠిన చర్యలు: అనంతపురం ఎస్పీ**



**అనంతపురం క్రైం, మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
అనంతపురం జిల్లా పోలీసులు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు చేశారు. ఫిలిప్పీన్స్ కేంద్రంగా ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలోని 10 మంది సభ్యులను అరెస్టు చేశారు. ఫిలిప్పీన్స్‌లో ఉంటున్న బెట్టింగ్ ముఠా కింగ్ పిన్ శివ, కర్ణాటకకు చెందిన సచిన్ పరారీలో ఉన్నారు. ఈ కేసు వివరాలను అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్న శివ ఫిలిప్పీన్స్‌లో ఉంటూ తొమ్మిది మందితో కలిసి అంతర్జాతీయ నిషేధిత ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహిస్తున్నాడు. ఫిలిప్పీన్స్‌లోని మాకాటి మెట్రో మనిలా అనే ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నాడు. నిషేధిత డ్రీమ్ ప్లే-1 యాప్ ద్వారా మూడేళ్లుగా ఆన్‌లైన్‌లో క్యాసినో, రోలెంట్, డ్రాగన్, మోనోపోలో, క్రికెట్ బెట్టింగ్, ఇతర నిషేధిత గేమ్స్ ఆడిస్తున్నాడు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన తలారి మధు(33)తో శివకు పరిచయమైంది. క్రికెట్ బెట్టింగ్‌కు సహకరిస్తే వచ్చే ఆదాయంలో 40 శాతం ఇస్తానని మధుకు ఎరవేశాడు. డబ్బుకు ఆశపడిన మధు, కళ్యాణదుర్గానికి చెందిన వేపరాళ్ల మహమ్మద్, షేక్ బాబ్జాన్, షేక్ రోషన్ వలీ, మాకొడికి శ్రీనివాసులు, తిమ్మయ్యను ఏజెంట్లుగా పెట్టుకున్నాడు. ఏలూరు జిల్లాకు చెందిన పవన్‌కుమార్, తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్, జగిత్యాల జిల్లాకు చెందిన ప్రశాంత్, విజయవాడకు చెందిన మణికంఠ రాజు వీరికి జతకలిశారు. తలారి మధు ఫిలిప్పీన్స్‌లో ఉంటున్న శివకు టచ్‌లో ఉంటూ, ఈ ముఠాలో కీలకంగా వ్యవహరించాడు. డ్రీమ్ ప్లే-1 యాప్ ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తూ వచ్చారు.

# బి ఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రవిశంకర్ బాలమణి వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలియపరచిన బి ఆర్ఎస్ నాయకులు







**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అల్మాయిపేట గ్రామంలో బి ఆర్ఎస్ మాజీ సర్పంచ్ బుడ్డోళ్ల రవిశంకర్ బాలమణి వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో గత 15 సంవత్సరాల నుంచి తాను చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు ఆపదలో అన్నిటికి నేనున్నానంటూ ముందు నడిచే వ్యక్తిగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పని విభజనలో శక్తి వంచన లేకుండా తన యొక్క పని విధానంలో గ్రామంలో అనేక పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని మంచి మనసున్న మహా నాయకుడిగా ఎదిగి అతి చిన్న వయసులోనే మండల స్థాయిలో పేరుగాంచిన వ్యక్తిగా బుడ్డోల్ల రవిశంకర్ నిలిచారు ఇంటిదగ్గర నిర్వహించిన వివాహ వార్షికోత్సవ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో బీరప్ప రమేష్ పెంటయ్య బుచ్చయ్య బిక్షపతి రమేష్ కిరణ్ రాజు బి అఖిల్ డి లింగం నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !

**మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్యం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవలు సద్దుమణగవు. ఒక్కొకక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక




ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు.

భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్ధికే వినియోగించాలి. అప్పుడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ముతారు. అందుకు కఠినమైన నిర్ణయాలకు కూడా వెనకాడరాదు.

## కిషోర్ బాలికలకు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము




**కోసిగి మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే1 నుంచి జూన్ 9వ తేదీ వరకు కిషోర్ బాలికల కు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతున్నాయి అందులో భాగంగా ఈరోజు05.05.2026తేదీన కోసిగి మండలం లోని స్థానిక మూడవ వార్డు నందు కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అయితే రెండవ రోజులో భాగంగా జీవన నైపుణ్యాలు (లైఫ్ స్కిల్) అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపియు సోషల్ వర్కర్ గారు .నరసింహులు గారు మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు ముఖ్యంగా స్వీయ అవగాహన ద్వారా ఏర్పడతాయన్నారు. జీవన నైపుణల ద్వారా ముఖ్యంగా కిషోర్ బాలబాలికల్లో స్వీయ అవగాహన ద్వారా వ్యక్తిత్వము, మంచి లక్షణాలు సరైన సమయంలో నిర్ణయాలు వ్యక్తుల పట్ల గౌరవం సమాజం పట్ల ఏ విధంగా మెలగాలి అంశాలన్నీ బలపడతాయని తెలిపారు ముఖ్యంగా సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ రెస్పెక్ట్, మొదలైన అంశాలన్నీ ఏర్పడతాయని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది మరియు కోసి మండలం ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ద్వారా ముఖ్యంగా బాలికలు తమ జీవితంలో తమ జీవితాన్ని ఉన్నతమైన స్థాయికి ఎదగడానికి ఈ జీవన నైపుణ్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు మరియు సూపర్వైజర్ కంచాయని మాట్లాడుతూ కిషోర్ బాలికలు ఈ జీవన నైపుణ్యాలను ఉపయోగించుకొని తమ వ్యక్తిగత జీవితానికి అనువాయించుకొని మంచిగా ఎదగాలని ఈ వేసవి శిక్షణ తరగతులు సద్విని చేసుకోవడం వల్ల తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తు గా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. కార్యక్రమం అనంతరము బాల బాలికలతో బాల్య వివాహాలు మరియు బాలల చట్టాలపై స్కిట్ చేయించడము మరియు బాల్యవివాహల వల్ల వచ్చే అనర్థాపు గురించి ఆటపాటలద్వారా బాలికలు నృత్యం చేస్తూ అందరికి వివరించడం జరిగినదిఈ కార్యక్రమంలో కోనేరు స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ మునుస్వామి అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులను అక్కున చేర్చుకున్న ఓటర్లు

### ప్రజల్లో ఆదరణతో బెంగాల్లో పనిమనిషి గెలుపు


**కోల్‌కతా, మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఓ మహిళ విజయం ఆసక్తికరంగా మారింది. భాజపా తరఫున పోటీ చేసిన కలితా మార్ఝి అనూహ్యంగా రాజకీయ యవనికపై దూసుకు వచ్చి ఎమ్మెల్యే అయ్యారు. ఓ సామాన్యురాలని చట్టసభకు తీసుకుని వచ్చిన ఘనత బిజెపిదే అని చెప్పకతప్పదు. ఔస్‌గ్రామ్ నియోజకవర్గంలో ఆమె గెలుపొందారు. టీఎంసీ అభ్యర్థిపై 12,535 ఓట్లతో విజయం సాధించారు. మార్ఝి.. గతంలో పలు ఇళ్లల్లో పనిమనిషిగా పనిచేశారు. నెలకు రూ.2,500 సంపాదించేవారు. ఆస్తులు, అంతస్తులు లేకపోయినప్పటికీ.. తన మంచితనంతో ఆమె ఇంతటి భారీ విజయాన్ని సాధించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గుస్కారా మున్సిపాలిటీకి చెందిన మార్ఝి రాజకీయాల్లోకి రాకముందు పలు ఇళ్లల్లో సహాయకురాలిగా పని చేశారు. 2021 ఎన్నికల్లో భాజపా ఆమెకు సీటు ఇవ్వడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అభేదానంద థాండర్ చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ స్థానికులతో ఆమెకున్న సంబంధాలపై విశ్వాసంతో భాజపా మరోసారి తాజా ఎన్నికల్లో అవకాశం ఇవ్వడంతో ఈసారి ఆమె తన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. సాధారణ పౌరులు సైతం ఎన్నికల్లో విజయం సాధించవచ్చని నిరూపించారు. మార్ఝి విజయం బెంగాల్ రాజకీయాల్లో ఒక నిర్మాణాత్మకమైన మార్పును సూచిస్తోంది. మరోవైపు తమిళనాడులోనూ ఓ ఆటోడ్రైవర్ టీవీకే తరఫున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యాడు. టీవీకే అధినేత విజయ్ కారు డ్రైవర్ కుమారుడు కూడా ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధించాడు. ఇలా పలుచోట్ల పలు రకాలుగా వార్తలు వస్తున్నాయి.

## రవీంద్రుని జయంతి రోజు ప్రమాణస్వీకారం

### కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై బిజెపి స్పష్టత

### సిఎం అభ్యర్థిని ఎంపికచేయనున్న అధిష్టానం

**కోల్‌కతా, మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**



పశ్చిమబెంగాల్‌లో మే 9న భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య వెల్లడించారు. నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ రోజున నూతన సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. ఠాగూర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఒక కొత్త ఆరంభానికి నాంది పలకడానికి ఈ తేదీని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన పనులు చేస్తున్నామన్నారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. బెంగాల్ ఎన్నికల ఫలితాల అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ ఉన్నతాధికారులు.. ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్‌కు అందజేయ నున్నారు. బుధవారం ఈ అధికారిక పత్రాలను సీఈసీ.. గవర్నర్ ఆర్.ఎన్.రవికి ఇస్తారు. అనంతరం ఆయన రాజీనామా సమర్పించాల్సిందిగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆహ్వానిస్తారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేవరకు మమత తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఇదిలావుంటే బెంగాల్‌లోని అసన్‌సోల్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా మూసిఉన్న దుర్గాదేవి ఆలయం సోమవారం తిరిగి తెరుచుకుంది. వివిధ వర్గాల మధ్య ఉద్రిక్తతలు, పరిపాలనాపరమైన ఆంక్షల వల్ల ఈ ఆలయం చాలాకాలంగా మూసేసి ఉంది. దుర్గా పూజ, లక్ష్మీ పూజ వంటి వేడుకల కోసం మాత్రమే దీనిని తెరిచేవారు. తాను గెలిస్తే ఆలయాన్ని తెరిపిస్తానని అసన్‌సోల్ ఉత్తర్ స్థానం నుంచి పోటీ చేసిన భాజపా ఎమ్మెల్యే కృష్ణేందు ముఖర్జీ ప్రజలకు వాగ్దానం చేశారు. చెప్పినట్లుగానే సోమవారం గెలిచిన వెంటనే ఆయన ఆలయాన్ని సందర్శించి పునఃప్రారంభించారు.

## ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

### తెలుగు రా ష్ట్రాలకు వర్ష హెచ్చరిక

**విశాఖపట్టణం, మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**



తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమవారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల జిల్లాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల 2 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం కలగొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గమనిస్తూ రైతులకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.

## పెరిగిన పత్తి ధరలు


### క్వింటాకు రూ.800 పైగా ధర జంప్



**కర్నూలు, మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
కర్నూలు జిల్లా ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు భారీగా పెరిగాయి. పదిహేను రోజుల్లో పత్తిధర క్వింటాకు రూ.800 పైగా ధర పెరిగింది. ఇప్పటికే పత్తి సీజన్ ముగియడంతో అరకొర పత్తి రైతులు విక్రయానికి తీసుకొస్తుండడంతో వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు పెరగడానికి కారణమైందని వ్యాపారులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ దూది ధరలు పెరి గాయని, దీంతో స్థానిక మార్కెట్ యార్డులో ధరలు పెరగడానికి మరో కారణమని తెలిపారు. ధరలు పెరగడంతో పత్తి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 758 క్వింటాల పత్తి విక్రయానికి రాగా.. గరిష్ఠ ధర రూ.9615, మధ్యస్థం రూ.9,300 కనిష్ఠం రూ.5,525 పలికింది.

## ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

### టివికె చేతిలో ఒక్క ఓటుతో ఓడిన పెరియకరుప్పన్




**చెన్నై, మే 5 (రిపబ్లిక్ న్యూస్) :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన కేవలఅం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు.తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి. చాలా ఆసక్తికరంగా ఈ రేస్ కొనసాగింది. చివరి రౌండ్ వరకు పోటీ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరి రౌండ్ కన్నా ముందు రౌండ్‌లో 30 ఓట్ల ఆధిక్యంలో డీఎంకే నేత పెరియకరుప్పన్ ఉన్నారు. కానీ అనూహ్యమైన రీతిలో మాజీ మంత్రికి షాక్ తగిలింది. చివరి రౌండ్‌లో టీవీకే నేత సీనివాస సేతుపథ పుంజుకుని విజయాన్ని నమోదు చేశారు. పెరియకరుప్పన్ కన్నా ఒక్క ఓటు ఎక్కువ ఆర్జించారు. దీంతో టీవీకే నేత థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేశారు. తిరుప్పత్తూరు స్థానం నుంచి పోటీ చేసిన బీజేపీ నేత కేసీ తిరుమరన్ మూడవ స్థానంలో నిలిచారు. ఆయనకు 29,054 ఓట్లు పోలయ్యాయి.

# ఆర్. బాల్కీకి దాసరి జాతీయ అవార్డు ప్రదానం



దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం (టీఎఫ్‌డీఏ) 'దర్శకుల దినోత్సవం' ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక 'దాసరి జాతీయ పురస్కారాన్ని' ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ఆర్. బాల్కీకి ప్రదానం చేశారు. అలాగే, 'కోర్ట్' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు పొందిన యువ దర్శకుడు రామ్ జగదీశ్‌కు 'దాసరి డెబ్యూ డైరెక్టర్ అవార్డు'ను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా తమిళ, కన్నడ దర్శకుల సంఘాల ప్రతినిధులు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరవడం విశేషం. అవార్డు అందుకున్న ఆర్. బాల్కీ మాట్లాడుతూ.. దాసరి వంటి మహనీయుడి జ్ఞాపకార్థం జరిగే కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. తెలుగు ప్రేక్షకుల సినిమా పట్ల ఉన్న అభిరుచి, అభిమానమే తెలుగు సినిమాను నేడు భారత చలనచిత్ర రంగానికి కేంద్రంగా నిలిపిందని ప్రశంసించారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు, జయసుధ, జయప్రద వంటి సీనియర్ నటులు, పలువురు దర్శకులు పాల్గొన్నారు.

# ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి దుర్మరణం





టాలీవుడ్ లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆర్బీ చౌదరి అంటేనే సూపర్ హిట్స్, ఇండస్ట్రీ హిట్స్ కు చిరునామా. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ పై అనేక విజయవంతమైన చిత్రాలను ఆయన నిర్మించారు. 1900 దశకం నుంచి 2000 ప్రారంభం వరకూ ఆయన నిర్మించిన చిత్రాలు ఎన్నో సూపర్ సక్సెస్ అయ్యాయి. తెలుగులో రాజా, సూర్యవంశం, శివమణి, శంఖం లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను ఆర్బీ చౌదరి నిర్మించారు. ఇక ఆయన కుమారులు జీవా కూడా తెలుగులో రంగం లాంటి సూపర్ హిట్ సినిమాలో హీరోగా నటించారు. ఆ తర్వాత పలు తమిళ చిత్రాల్లోనూ జీవా నటించారు. ఆర్బీ చౌదరి మృతితో టాలీవుడ్, కోలీవుడ్ చిత్ర పరిశ్రమలు ఒక్కసారిగా షాక్ అయ్యాయి. ఆయన మృతిపై సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అటు మలయాళ చిత్ర పరిశ్రమలోనూ తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు సంతోష్ నాయర్ ఇవాళ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కన్ను మూశారు. ఈ ప్రమాదంలో ఆయన భార్య రాజ్యలక్ష్మి కూడా తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం కేరళలోని పతనంతిట్ట జిల్లాలో జరిగింది. ఇక వీరి మరణవార్త సినీ ఇండస్ట్రీలో తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది

# సెన్స్ ఆఫ్ హ్యూమర్ అంటే అల్లు అర్జునే!



మెగా కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టిన తర్వాత కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తున్నారు హీరోయిన్ లావణ్య త్రిపాఠి. అందాల రాక్షసితో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న లావణ్య, కెరీర్ ప్రారంభం నుంచే కథా ప్రధాన సినిమాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగారు. తర్వాత పలు సక్సెస్‌ఫుల్ సినిమాల్లో నటించిన ఆమె, మిస్టర్ సినిమా టైమ్ లో తన కో యాక్టర్ వరుణ్ తేజ్ తో ఏర్పడిన స్నేహం, తర్వాత ప్రేమగా ఆ తర్వాత వివాహ బంధంగా మారింది. పెళ్లి తర్వాత కూడా లావణ్య సినిమాల్లో కొనసాగుతూ వస్తున్నారు. ప్రస్తుతం లావణ్య ప్రధాన పాత్రలో తెరకెక్కిన సతీ లీలావతి సినిమా రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో డైరెక్టర్ తాతినేని సత్య తెరకెక్కించిన ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ మంచి రెస్పాన్స్ ను రాబట్టగా, ఈ సినిమాతో లావణ్య మరోసారి తన నటనతో ఆకట్టుకునే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ట్రైలర్‌ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రిలీజ్ చేయడం కూడా సినిమాపై హైప్‌ను పెంచింది. ఇది మెగా కుటుంబం నుంచి లావణ్యకు లభిస్తున్న మద్దతుకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఇక వ్యక్తిగతంగా మెగా మరియు అల్లు కుటుంబ సభ్యులతో లావణ్యకు మంచి అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. లావణ్య ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సెన్సాఫ్ హ్యూమర్ విషయంలో ఎవరి నుంచి నేర్చుకోవాలనుకుంటారనే ప్రశ్నకు లావణ్య ఎలాంటి సందేహం లేకుండా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరును ప్రస్తావించారు. ఆయనకు ఉన్న టైమింగ్, సెన్సాఫ్ హ్యూమర్ తనకు చాలా ఇష్టమని, అలాంటి క్వాలిటీ ఎవరికైనా ఉండాలి అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# జులై నుంచి సెట్స్‌పైకి చరణ్-సుకుమార్ సినిమా!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన అభిమానులకు ఒకేసారి రెండు పెద్ద శుభవార్తలు అందించారు. ఒకవైపు ఆయన నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' కాంబినేషన్ మళ్లీ సెట్స్ మీదకు వెళ్లేందుకు ముహూర్తం ఖరారైంది. దర్శకుడు సుకుమార్‌తో చరణ్ చేయబోతున్న కొత్త సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జులై నుంచి ప్రారంభం కానుంది. ఈ వార్తతో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దర్శకుడు సుకుమార్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుతున్నారని సమాచారం. జులైలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలలో ఒకరైన చెర్రీ స్వయంగా ధ్రువీకరించారు. 'రంగస్థలం'కు బ్లాక్‌బస్టర్ ఆల్బమ్ అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తుండటం విశేషం.

2018లో వచ్చిన 'రంగస్థలం' రామ్ చరణ్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. చిట్టిబాబు పాత్రలో చరణ్ నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడమే కాకుండా జాతీయ అవార్డును కూడా గెలుచుకుంది. అందుకే 'ఆర్‌సీ 17' ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. సుకుమార్ ఈసారి ఎలాంటి కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తారోనని అందరూ ఎదురుచూస్తున్నారు.



# నేను డబ్బు మనిషిని కాదు .. ఇష్టం లేని పని చేయను: ఎల్బీ శ్రీరామ్

ఎల్బీ శ్రీరామ్ .. తెలుగు తెరపై రచయితగా .. నటుడిగా తనదైన హాస్యాన్ని పరిగెత్తించిన ప్రతిభాశాలి. ఆయన బాడీ లాంగ్వేజ్ ను .. డైలాగ్ డెలివరీని ప్రేక్షకులు ఇష్టపడుతూ ఉంటారు. 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఆయన తన కెరియర్ గురించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "రచయితగా ఉన్న నన్ను, నటుడిగా ఎక్కడికో తీసుకెళ్లి నిలబెట్టింది ఈవీవీ సత్యనారాయణ గారు. ఆయన చలవే ఇది" అన్నారు.

"రచయితగా నా స్పీడ్ చూసి మా ఇంట్లో వాళ్లే చాలా కంగారు పడ్డారు. మున్ముందు వచ్చే సినిమాలకు ఏం రాస్తాడు? అని మా పెద్దన్నయ్య వాళ్లు టెన్షన్ పడేవాళ్లు. నేను మాత్రం అదే తపనతో దూసుకుపోయేవాడిని. నటుడిగా 500 సినిమాలు చేసి ఉంటాను. ఆ తరువాత ఎక్కువగా తెరపై కనిపించడం లేదు. నటుడు తెరపై కనిపిస్తూ ఉంటేనే ఆడియన్స్ గుర్తుపెట్టుకుంటారు. ఎందుకు కనిపించడం కాలేదని ఆలోచన చేసేంత తీరిక ఎవరికీ ఉండక పోవచ్చు. అందుకే షార్ట్ ఫిలిమ్స్ చేసుకుంటున్నాను" అని అన్నారు.





# ప్రభాస్ సినిమా షూటింగ్..

## ఘోర ప్రమాదం.. ఒకరి మృతి

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామా 'ఫౌజీ' సెట్స్‌లో విషాదం నెలకొంది. ఈ ఉదయం షూటింగ్ నిమిత్తం వెళ్తున్న యూనిట్ సభ్యుల కారు హైదరాబాద్ శివార్లలోని అబ్దుల్లాపూర్ మెట్ వద్ద ప్రమాదానికి గురైంది. కారు అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్న సమయంలో తమ సహచరుడు మరణించాడనే సమాచారంతో చిత్ర యూనిట్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. మరోవైపు, సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా యూనిట్‌లో ఈ ఘటన విషాద ఛాయలను నింపింది. మృతుడి కుటుంబానికి చిత్ర బృందం తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

ప్రజా రిపబ్లిక్



# కొత్తూరు సుబ్బరాయున్ని దర్శించుకున్న ఆల్ ఇండియా రైడర్ రాము.

సైకిల్ యాత్రకుడు రాము ఆచార్యను సత్కరించిన కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి.



**పాణ్యం ప్రతినిధి.మే 05 (ప్రజా రిపబ్లిక్ న్యూస్.)**
సేవ్ ట్రీస్ సేవ్ వాటర్" అనే నినాదంతో విశాఖపట్నం కి చెందిన కర్రీ రాము ఆచార్య (21) సైకిల్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేస్తూ పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామానికి చేరుకున్న సందర్భంగా కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి మరియు కుటుంబ సభ్యులు ఆప్యాయంగా పలకరించి ఘనంగా సత్కరించారు. విశాఖపట్నానికి చెందిన 21 ఏళ్ల యువకుడు కర్రి రాము ఆచార్య పర్యావరణ పరిరక్షణ కోసం "సేవ్ ట్రీస్ సేవ్ వాటర్" అనే నినాదంతో సైకిల్ యాత్రను కొనసాగిస్తూ నేపాల్, భూటాన్ దేశాలతో పాటు భారతదేశంలోని 28 రాష్ట్రాలు, మరియు కేంద్రపాలిత ప్రాంతాలు, ఎన్నో దేవాలయాలు సైకిల్ మీద ప్రయాణం చేస్తూ మొత్తం 51,000 కిలోమీటర్ల సైకిల్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి ఈరోజు శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తూరు దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి కుటుంబ సభ్యులు తమ నివాసానికి ఆహ్వానించి, పర్యావరణ పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తున్న ఆయనను అభినందించి, వేద ఆశీర్వచనం చేశారు.

# రాయితీపై వ్యవసాయ పనిముట్లు

## -ఏఓ పవన్ కుమార్




**బండి ఆత్మకూరు, మే 5, (రిపబ్లిక్ న్యూస్):-** వ్యవసాయ యాంత్రికీ కరణలో భాగంగా రైతులకు రాయితీపై ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసినట్లు బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం వ్యవసాయ పనిముట్ల సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 5వ తేదీ నుండి 19వ తేదీ లోపు ఆసక్తిగల రైతులు seed.ap.gov.in/FM అను వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లరు తదితర వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులు, ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీతో మరియు ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో ఎస్ఎంఏఎం పథకం కింద వ్యవసాయ యాంత్రీకరణ అందించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ భూమి కలిగి లేదా ఆర్వోఆర్ భూమి కలిగిన రైతులు మాత్రమే అర్హులన్నారు. 2024-25 సంవత్సరానికి సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను పొందిన రైతు కుటుంబాలు అనర్హులన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులను లాటరీ పద్ధతి ద్వారా జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఎంపిక చేస్తారనీ తెలిపారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు. మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసిందిగా ఆయన స్పష్టం చేశారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## - ఎస్సై జగన్మోహన్



**బండి ఆత్మకూరు, మే 5, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రజలు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై జగన్మోహన్ సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు గుంజుతున్న వారిపట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలనీ ఎస్సై తెలిపారు. ఉద్యోగాలు అనేవి నిబంధనల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా దరఖాస్తు చేసుకొని వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికే ఉద్యోగాలు దక్కుతాయన్నారు. కానీ కొందరు అక్రమార్కులు మాయ మాటలు చెప్పి ఉద్యోగాల పేరుతో టోకరా వేసి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్సై వివరించారు. అలాగే వాహన రాకపోకల సమయంలో వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలు నడపాలన్నారు. మరి ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మోటార్ సైకిల్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ఎస్సై ప్రజలకు విన్నవించారు. వీటితోపాటు అత్యవసర సమయాల్లో 1930,112 టోల్ ఫ్రీ నెంబర్లతో పాటు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి కాల్ చేసి సమాచారం చేరవేసి పోలీసు సేవలు పొందవచ్చునన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లా ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

**వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆశించిన పురోగతి లేదు**
**సేవా రంగం పనితీరు తక్కువడ మెరుగుదలపై దృష్టి అవసరం**
**వృద్ధిరేటును రూ. 50,711 కోట్లకు పెంచే లక్ష్యం**
**తలసరి ఆదాయం పెంపుకు శాఖల సమిష్టి కృషి అవసరం**
**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**










**నంద్యాల బ్యూరో, మే 05 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ఆర్థిక వృద్ధి లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా మానవ వనరుల కేంద్రంలో ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా సుమారు రు. 20,395 కోట్ల ఆదాయం సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఇందులో ఉద్యానవనం 37%, పశుసంవర్ధక శాఖ 32%, వ్యవసాయం 21%, మత్స్యశాఖ 4%, అటవీశాఖ 3% వాటా కలిగి ఉన్నాయని వివరించారు. గత సంవత్సరం రు. 16,000 కోట్ల ఆదాయంతో పోలిస్తే ఈ సంవత్సరం లక్ష్యం పెంచినప్పటికీ, ప్రస్తుతం సాధన ఆశించిన స్థాయిలో లేదని, కేవలం సుమారు 9.88% వృద్ధి మాత్రమే నమోదైందని తెలిపారు. పారిశ్రామిక రంగంలో 2024-25లో రు. 7,894 కోట్ల ఆదాయం సాధించగా, 2025-26లో రు.13,286 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. తయారీ రంగం, నిర్మాణ రంగం, గనులు మరియు విద్యుత్ రంగాలు ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమల అభివృద్ధి సక్రమంగా లేకపోతే జిల్లా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. సేవా రంగానికి సంబంధించి 2024-25లో రు.17,999 కోట్ల సాధనతో 11.77% వృద్ధి నమోదు చేసినప్పటికీ, ఇతర రంగాలతో పోలిస్తే ఇది తక్కువగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే ఏడాదిలో కనీసం 15% వృద్ధిని సాధిస్తూ రు. 20,800 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థూల దేశీయ ఉత్పత్తి జీడి డిపిను 2024-25లో రు. 43,694 కోట్ల నుండి 2025-26లో రు. 50,711 కోట్లకు పెంచాలని, తలసరి ఆదాయాన్ని రు. 2,05,327 నుండి రు. 2,35,209కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం వృద్ధి రేటు 10% వద్దే ఉండటం గమనార్హమని, నిర్దేశించిన 15% లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని శాఖలు మరింత కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కీలక పనితీరు సూచికల కేపీఐఎస్ నమోదు విషయంలో నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు అదే సంవత్సరంలో నమోదు కావాలని, ఆలస్యం చేస్తే అవి పాత లెక్కల్లోకి వెళ్లిపోతాయని తెలిపారు. వివిధ శాఖలకు కేటాయించిన గ్రేడింగ్‌లో బి-గ్రేడ్ మరియు సి-గ్రేడ్ వచ్చిన విభాగాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనితీరును మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పంట బీమా, ఉత్పాదకత, కౌలు రైతులకు రుణాలు, పాఠశాల మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవలు, పోలీసు శాఖలో కేసుల పరిష్కారం వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి పెరగడం అత్యంత ముఖ్యమని, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కనీసం 80% దాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొన్ని శాఖల్లో ప్రజల అసంతృప్తి అధికంగా ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో శుభ్రత, మౌలిక సదుపాయాలు, సేవల నాణ్యత మెరుగుపరచడంలో సంబంధిత అధికారులు మరింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, లక్ష్య సాధనలో ఎటువంటి రాజీ ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి వేగం


## మే నెల లక్ష్యాల మేరకు పంపిణీ పూర్తి చేయాలి: సీసీఎల్ఏ



**నంద్యాల బ్యూరో, మే 05 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ఈ నెలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె ఈ విషయాన్ని వివరించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ తదితర అంశాలపై సీసీఎల్ఏ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు ల్యాండ్ అండ్ సర్వే విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ, మే నెలకు కేటాయించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ నెలలో పంపిణీ చేయాల్సిన పాస్ పుస్తకాల కోసం రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం తదితర సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకుని, ప్రచురణకు ముందు అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. అలాగే, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో భాగంగా నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించిన మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 22ఏ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించి, దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

# సీఎం, డిప్యూటీ సీఎంపై అసభ్యకర పోస్టులు

**కడప జిల్లాకు చెందిన నిందితుడి అరెస్టు**



**గుంటూరుమే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిని గుంటూరు పోలీసులు అరెస్టు చేశారు. గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ పాత గుంటూరు పోలీసేవీ స్టషన్‌లో మంగళవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. కడప జిల్లా బద్వేల్ మండలం రామాంజనేయనగర్‌కు చెందిన పి.చిన్న రామయ్య కుమారుడు సురేశ్ సామాజిక మాధ్యమాల్లో నాయకులపై అసభ్య ప్రచారం, మార్ఫింగ్ వీడియో పోస్టులు పెడుతున్నాడు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పాత గుంటూరు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. సామాజిక మాధ్యమాలలో తప్పుడు పోస్టులు పెట్టినా, అసత్య ప్రచారం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

# మే 10 వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

పురుషులు , మహిళల ప్రత్యేక విభాగాలలో

. నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో

.రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక



**నంద్యాల మే 5 (రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10 వ తేదీ , ఆదివారం ఉదయం 9 గంటల కు టెక్కె లో భరతమాత గుడి ఎదురుగా ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నంద్యాల జిల్లా స్థాయి టీం విభాగం పురుషులు మరియు మహిళలకు ప్రత్యేక విభాగాలలో చెస్ పోటీలు ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, కె.వి.ఆర్ హాస్పిటల్ ప్రముఖ ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఆనంద గుప్తా, కరస్పాండెంట్ కృష్ణ సాయి రోహిత్ ల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్.జి.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 8 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు మే నెలలో బాపట్లలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారుఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com